జగనన్నే మళ్ళీ రావాలి

--- నేదురుమల్లి ---

విశాలాంధ్ర -బాలాయపల్లి : ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టేరని, అందుకే ఆయనే మళ్లీ మళ్లీ సీఎంగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సచివాలయం నందు 'ఏపీకి జగనే ఎందుకు కావాలి'కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి, ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న ఆయన మా నమ్మకం నువ్వే జగన్ అనే సంక్షేమ పథకాల శిలా పలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన ఆయన పరిశ్రమల వృద్ధి రేటులో దేశంలో 22వ స్థానంలో ఉన్న ఏపీని 3వస్థానంలో నిలిపిన ఘనత జగనన్నకే దక్కుతుంద న్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ మొదటి స్థానంలో ఉండడం మనకు గర్వకారణ మన్నారు. అందుకే 'మా నమ్మకం నువ్వే జగన్' అని ప్రజలు కొని యాడుతు న్నారని చెప్పారు. ఏపీకి జగనే ఎందుకు కావాలి టీడీపీ హయాంలో జీఎస్‌డీపీ వృద్ధి రేటులో దేశంలో 22వ స్థాన ంలో ఉన్న ఏపీని 2021%--%22లో మెరుగైన స్థానానికి తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంద న్నారు .సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో 4,93,000 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారని నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అన్నారు. అందులో రెగ్యులర్ ఉద్యోగాల సంఖ్య 2,13,662 అని చెప్పారు. 8.2 శాతం వృద్ధి రేటుతో వ్యవసాయ రంగంలో దేశంలో 27వ స్థానం నుంచి రాష్ట్రం 6వ స్థానానికి ఎగబాకిందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 37,956 కొత్త ఎంఎస్‌ఎంలుండగా గత నాలుగేళ్లలో ఆ సంఖ్య 6 రెట్లు పెరిగి, 2.5 లక్షలకు చేరుకుందన్నారు. జగనన్న అధికారంలోకి వచ్చాక కొత్తగా 4 ఓడరేవులు, 10 కొత్త ఫిషింగ్‌హార్బర్లు, 2 విమానాశ్రయాలు, 17 మెడికల్ కాలేజీలు, 3 ఐటీ ఎస్‌ఈజెడ్‌లను నిర్మిస్తున్నారన్నారు. మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామస్వరాజ్యాన్ని అందించిన ఏకై క సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అభివర్ణించారు.బాలాయపల్లి సచివాలయం పరిధిలో 14 కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్న కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ప్రచార కమిటీ అధ్యక్షులు నెమల్లపూడి సురేష్ మాజీ వైస్ ఎంపీపీ రమేష్ చౌదరి సొసైటీ అధ్యక్షులు రంగనాథం, రాంబాబు చౌదరి, వెంకటరమణ రెడ్డి, నాయకులు గోపి రెడ్డి, తులసి రెడ్డి బంగారు ప్రసాద్ చౌదరి,రాజీవ్ కృష్ణ నాయుడు,తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ ప్రమీల రాణి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పట్టణం నందు రాఘవైపేట సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం సూళ్లూరుపేట వైసిపి పట్టణ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగనన్న మనకు ఇచ్చిన పథకాలను అలాగే మళ్ళీ జగనన్న ఎందుకు కావాలి అంటూ పథకాలను అందరికీ తెలియజేస్తూ పథకాలు ద్వారా ఇంత ఎంత మందికి లబ్ధి పొందడం జరిగింది అంటూ అలాగే ప్రతి ఒక్కరికి ప్రతి ఇంటికి వాలంటీర్ ద్వారా ప్రతి ఇంటికి పథకాలు అందేలాగా జగనన్న ప్రభుత్వంలో జరుగుతుందంటూ మళ్లీ జగనన్న గెలిపించుకోవాలని చెప్పి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిన్ని సత్యం కౌన్సిలర్లు, విజయ లక్ష్మిషేక్‌జబీనామిజూరురామకృష్ణారెడ్డి,షేక్‌రియాజ్,ఖాన్ భాయ్ వర్క్ బోర్డ్ నెంబర్ నిషా పాల్గొన్నారు..

పాలసీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి: సిపిఐ,సిపిఎం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు అంబేద్కర్ సర్కిల్ శుక్రవారం ఉదయం వాము పచ్చ పార్టీలు సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో గాజాపై ఇజ్రాయిల్ ఏకపక్షంగా చేస్తున్న యుద్ధం నెలరోజులు దాటి ంది వేలాదిమంది ఈ మరణ ఖండంలోబలవుతున్నారు. శరణార్ధాలుశిబిరాలపై బాంబు దాడులు జరుగు తున్నాయి పసిపిల్లలు మహిళలు పౌరులు సవాలు గుట్టలు హృదయ విధారకరంగా ప్రపంచంలో అనేక దేశాల్లో ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తుతున్న అమెరికా ప్రోత్సాహంతో ఏమాత్రం వెనక్కు తగ్గడం లేదు కాబట్టి పాలసిస్తున్న పై ఇజ్రాయల్ చేస్తున్న దాడులను తక్షణమే ఆప్యా యాలని కోరుతూ ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సెల్వ రాజా ఆచారి, రవి సిపిఎం నాయకులు పురుషోత్తం, సుబ్రహ్మణ్యం, రమేష్, వెంకటేష్ తదిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూరోకిడ్స్ స్కూల్లో ఘనంగా దీపావళి సంబరాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని బత్తినయ్య హాస్పిటల్ వెనకాల ఉన్న యూరో కిడ్స్ స్కూల్‌లో టీచర్లు దీపావళి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. చిన్న పిల్లలకు అర్థమయ్యే విధంగా దీపావళి అంటే ఏమి దానిని పండుగగా మనం ఎందుకు జరుపుకుంటాము అనే విషయాన్ని చిన్ని పిల్లలకు తెలియజేస్తూ నరకాసుని ప్రతిమ ఒకటి గడ్డితో తయారుచేసి దాన్ని పటాకులతో నింపారు. అనంతరం నరకాసును గురించి చిన్న పిల్లలకు చెబుతూ సత్యభామ నరకాసుని వధించిన రోజును దీపావళి పండగగా ఆనందిస్తారని, అందుకనే ఆ రోజున పిండి వంటలు వండుకుని, టపాకాయలు కాలుస్తారని పిల్లలకి తెలుపుతూ స్కూల్ ఆవరణలో తయారుచేసిన నరకాసురుని ప్రతిమకు పిల్లలచే అంటించి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, కరస్పాండెంట్ ముని లక్ష్మి, ప్రిన్సిపల్ ఉమాదేవి, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభకు భారీగా తరలిన ఎంఆర్పిఎస్ కార్యకర్తలు

విశాలాంధ్ర - వెంకటగిరి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే విశ్వరూప మహాసభకు వెంకటగిరి నియోజకవర్గం నుండి భారీగా తరలి వెళ్లారు. ఎమ్మార్పీఎస్ వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మంగళపూరి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో వెంకటగిరి నియోజకవ ర్గంలో నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు యువత విద్యార్థులు వందలాదిగా బయలుదేరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్ మంగళపూరి సురేష్ మాదిగ మాట్లాడుతూ విశ్వరూప మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టమైన హామీ ఇవ్వాలని రాబోయే పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తారని ఆశ భవం వ్యక్తం చేశారు అనంతరం 30 సంవత్సరాల మాదిగల ఆకాంక్ష తీరబోతుందని మాదిగ ప్రజల్లో సంతోషాన్ని నింపేందుకు నరేంద్ర మోడీ సభకు విచ్చేసి స్పష్టమైన హామీ ఇచ్చి ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటు చట్ట పద్ధతి కల్పిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, తోకల మనీ, కంటిపల్లి రాఘవులు, పులి పరుశురాం, ఈశ్వరయ్య, ప్రసన్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

నరసింహారావు వీధిలో బాబుతో భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణములోని 14వ వార్డు, నరసింహా రావు వీధి నందు జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్ రూపంలో లబ్ధిదారులకు అందజేస్తూ, ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మరియు రేపు చంద్రబాబు నాయుడు గారు అధికా రంలోకి వస్తే చేయబో యే అభివృద్ధి సంక్షేమాల గురించి వారికి వివరిస్తున్న వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఇంచార్జివర్యులు కురుగొండ్ల రామకృష్ణ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, క్లస్టర్ ఇంఛార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంఛార్జీలు, రాష్ట్ర, తిరుపతి పార్లమెంట్, పట్టణ కమిటీ, వార్డ్ కమిటీ నాయకులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పార్టీ జెండా ఆవిష్కరించిన నేడుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమం లో భాగంగా పార్టీ జెండా ఆవిష్కరిం చిన నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఈ రోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి అనే ప్రోగ్రామ్ కు సంబంధించి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి బంగారుపేట సచివాలయ పరిధిలో పార్టీ జెండా ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమం లో , వైస్ చైర్మన్లు ,అందరూ కౌన్సిలర్లు ,వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ,సచివాలయ కన్వినర్లు,గృహ సార ధులు మరియు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

చలికంపాడులో జగనన్న ఎందుకు కావాలి

విశాలాంధ్ర - వెంకటగిరి : చెలికంపాడు సచివాలయం వద్ద ఆధ్వ తెల్లగా అది ఏంటిది ర్యం లో చెలి కంపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ వెంకటరమణమ్మ ,కుర్జాగుంట గ్రామ పంచాయితీ సర్పంచ్ .రమణయ్య గారు సర్పంచు ల అధ్యక్షతన " మా నమ్మకం నువ్వే జగనన్న" కార్యక్రమం క్రింద "సంక్షేమ పథకాలు బోర్డు ప్రదర్శన" పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం కు ఎంపీ టీసీ సుమతి చైర్మన్ .శ్రీనివాసులు రెడ్డి , వార్డ్ సభ్యులు ,గృహ సారథులు ,గ్రామ సచివాలయం సిబ్బ ంది,గ్రామ వాలంటీర్స్ , సభ్యులు గ్రామ పెద్దలు,సచివాలయం ప్రజలు అందరూ హాజరు అయ్యారు.

దొంగ ఓట్లను తొలగించాలి

విశాలాంధ్ర - చంద్రగిరి: మండలంలో ఓటర్ల జాబితాలో ఉన్న దొంగ ఓట్లను తొలగించాలని అదేవిధంగా 2019లో జరిగిన పోలింగ్ కేంద్రాలను యధావిధిగా కొనసాగించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు యూత్ తో కలిసి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద బైటాయించి దొంగ ఓట్లను తొలగించాలి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అంటూ పలు నినాదాలు చేశారు అనంతరం తాసిల్దార్ చిన్న వెంకటేశ్వర్లు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగ ఓట్లను తొలగించి చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని తిరిగి తేవాలని చెప్పారు నకిలీ ఫోన్ నెంబర్ 6 అప్లై చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు తెలుగుదేశం పార్టీకి చెందిన ఓటర్లు మాత్రమే మార్పులు చేర్పులు చేశారని ఒక పంచాయతీ నుంచి మరో పంచాయతీ కూడా వేశారని వైకాపా కు చెందిన ఓటర్లు యధావిదంగా ఉండడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు ఒక కుటుంబంలో భార్య భర్తలు ఉంటే భార్య ఒక పోలింగ్ కేంద్రంలో భర్త ఓటు మరో పోలింగ్ కేంద్రాల్లో ఉండడం గమనారహం అని గుర్తు చేశారు మండలంలో రావిళ్ళవారిపల్లి, కమ్మపల్లి నిలువురాళ్ళకమ్మపల్లి కే కే వి పురం, వెంకట్రామాపురం, కొత్త కండ్రిగ, మిట్టకండ్రిగ, ఇవేకాక పలు గ్రామాలలో ఓట్లు సంబంధంలేని పోలింగ్ కేంద్రాలకు కూడా మార్చడం జరిగిందని వాపోయారు 2019లో జరిగిన పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ యధావిదంగా జరిగేలా చూడాలని అలా జరిగే వరకు తమ నిరసన కార్యక్రమం తప్పదని హెచ్చరించారు బోగస్ ఓట్లు నమోదుకు ప్రోత్సహిస్తున్న అధికారులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిత్తూరు పార్లమెంటరీ అధికారప్రతినిధి చినబాబు సీనియర్ నాయకులు చేకూరి జనార్దన్ చౌదరి, కొట్టే నరసింహారెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, మురళీమోహన్ నాయుడు, కొడవటిగంటి అర్జున్ నాయుడు, మధుసూదన్ రెడ్డి,కొట్టే ధనంజయ రెడ్డి ,జెడి జగన్ , కొల్లాంగుంట మునిరామిరెడ్డి,కొట్టే గిరిధర్ రెడ్డి దుర్గసముద్రం హరిప్రసాద్, చెరుకూరి రవి,బాపనపట్టుశేషాద్రి. ,కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గడియారాలు ఇంటింటికి పంపిణీ

విశాలాంధ్ర - చంద్రగిరి: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గడియారాలు ఇంటింటికి పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని సి రామాపురం లో శుక్రవారం మండల వైఎస్ఆర్ సిపి నాయకులు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు ఈసందర్భంగా మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి వైఎస్ఆర్ సిపి నాయకులు వల్లేటి భానుకుమార్ రెడ్డిలుమాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడాచైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు తమ స్వంత నిధులతో పార్టీ లకతీతంగా చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఇంటింటికి ఉచితంగా గోడ గడియారం పంపిణీ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లుకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ప్రియతమ నాయకులు చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తుడాచైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్వంత నిధులతో నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీలకతీతంగా ప్రతిఇంటికి గోడ గడియారాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు ఎమ్మెల్యే తన నియోజకవర్గం ప్రజలకు ఏ కష్టం వచ్చినా తన కుటుంబ కష్టంగా బావిస్తూ నిరంతరం అండగా నిలుస్తున్నారని కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజల వద్దకు వెళ్ళి సహాయ సహకారాలు అందించారని గుర్తుచేసారు నూతన వధూవరులకు తాళి బొట్టు నూతన వస్త్రాలను ఉచితంగా అందిస్తున్నారని రాష్ట్రంలో ఏ నియోజకవర్గం ప్రజలకోసం చేయని అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అనేక అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు కార్యక్రమంలో డివిజనల్ అధ్యక్షుడు పాలపర్తి బాబు యాదవ్ వైఎస్ఆర్ సిపి నాయకులు కొట్టే చంద్రశేఖర్ రెడ్డి కొట్టే వేణనాథంరెడ్డి, మహేంద్రరెడ్డి,భీకిరెడ్డి, కందపప్పరెడ్డి పవన్ కుమార్ రెడ్డి,పులిచెర్ల పుష్ప కాంత్ రెడ్డి, మురళి రెడ్డి,రేపల్లె చంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి పద్మారాణి సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మర్షి గురూజీ బారి నుండి మా భూములు కాపాడండి

---- బాధితుల ఆవేదన ----

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని సి రామాపురం సమీపంలో ఉన్న శ్రీ బ్రహ్మర్షి గురూజీ బారి నుండి తమ భూములను కాపాడాలంటూ సి రామాపురం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం సి.రామాపురం సమీపంలోని తమ భూముల వద్ద పాత్రికేయులతో మాట్లాడుతూ సి రామాపురం రెవెన్యూ లెక్క దాఖలాలో సర్వే నెంబర్ 242-1 లో మూడు ఎకరాల 51 సెంట్ల భూమి నా తండ్రి మిట్టింటి రామయ్య పేరుతో డికేటి రిజిస్టర్ ల్లో నమోదు అయిందని కృష్ణ య్య తెలిపారు ఆ భూమి రాజకీయ నాయకుల అండదండలతో పోలీసులను అడ్డుపెట్టుకుని తమపై తప్పుడు కేసులో నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు తాము న్యాయం కోసం కోర్టును ఆశ్రయించామని న్యాయ స్థానముకూడా తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చారని చెప్పారు కానీ న్యాయ స్థానం తీర్పును స్వామిజీ లెక్క చేయకుండా కంచెను వేసి ఆక్రమించారని ఆగ్రహం వ్యక్తంచేశారు మా కుటుంబానికి న్యాయం జరగకపోతే మూకుమ్మడిగా ఆత్మహత్యకు పాల్పడతామని తెలిపారు.

ఏడవ వార్డులో గడపగడపకి మన ప్రభుత్వం

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి మునిసిపాలిటీ పరిధిలో కాలనీ సచివాలయం పరిధిలోని 6వ వార్డులో మూడో రోజు గడప గడపకు మన ప్రభుత్వం రాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం జగన్ దే....మన రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు మరియు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త. నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పేర్కొ న్నారు. కాలనీ సచివాలయం 6వ వార్డు వార్డు పరిధిలో ఉదయం 6:30 గంటలకు ఆయన ప్రతి గడప గడపకు తిరుగుతూ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించడమే లక్ష్యంగా గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకి వస్తున్నానని రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకోలుదుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వక కలిసిన మెరుగు నాగార్జున

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : తిరుపతికి వచ్చినా సాంఘిక సంక్షేమ మంత్రివర్యులు డాక్టర్ మెరుగు నాగార్జున తిరుపతిలోని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగృహం లో గనులు మరియు విద్యుత్ శాఖ మాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మెరుగు నాగార్జున మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుజ్జాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిషప్స్ కౌన్సిల్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్, బొల్లి ముంత ఏడు కొండలు, మార్కెట్ చైర్మన్ షేర్ శ్రీనివాసరావు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభ ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వెంకటగిరి : చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభకు ఈరోజు తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గం నుండి ప్రజా సంఘాల ఐక్యవేదిక మరియు మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ నుండి బయలుదేరారు. ఈ సందర్భంగా ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు గద్దల మునెయ్య మాట్లాడుతూ భారతదేశంలో 29 సంవత్సరాలుగా సుదీర్ఘకాలం ఏబిసిడి వర్గీకరణ పోరాటం కొనసాగుతూ ఉంటుందని అందులో మాదిగ జాతి అనేక సమస్యలు ఎదుర్కొంటూ అంతిమంగా ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ సాధించే దిశగా చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూపం మహాసభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అందువలన ఇటు ఉత్తరాది రాష్ట్రాల్లో దక్షిణాది రాష్ట్రాల నుండి లక్షలాదిగా మాదిగల తరలి మాదిగల సత్తాను సాటుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి దూడల పెంచలయ్య, మాదిగ ఉద్యోగుల సమైక్య నాయకులు కార్తీక్. ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక పట్టణ అధ్యక్షులు ఎస్ కే. రఫీ .డక్కిలి మండలం ప్రధాన కార్యదర్శి ముత్యం చెంచుకృష్ణ. ఎమ్మార్పీఎస్ నాయకులు గద్దల కృష్ణయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వారపు సంతల్లో చెవిరెడ్డి అన్నదానం

విశాలాంధ్ర - చిన్నగొట్టిగల్లు: చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని వారపు సంతల్లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం చిన్న గొట్టిగల్లు వారు సంతలో సర్పంచ్ మనోహర్ పర్యవేక్షణలో, అన్నదాన కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో రైతులు వ్యాపార స్తులు పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని పలువురు అభినందించారు.

సంక్షేమ పథకాలకు 15 కోట్లు పంపిణీ: జడ్పీటీసి

విశాలాంధ్ర-చిల్లకూరు: చేడిమాల సచివాలయం పరిదిలో పేదప్రజల సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ప్రియతమ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో ని రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసినట్లు జడ్పీటీసీ మన్నెం శీనయ్య శుక్రవారం చేడిమాల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సగర్వంగా ప్రకటించారు. జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి ఎందుకు కావాలంటే, పేదలకు ఇంత సంక్షేమ పథకాలఫలాలు ఇచ్చిన ముఖ్యమంత్రి దేశంలో మరెవరూ లేరని అందుకే తిరిగి ముఖ్యమంత్రి ని చేసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదే అని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డు ను ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు రాజనేని పిచ్చయ్య నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. మండల కన్వీనర్ యద్దల మధుసూధన రెడ్డి, ఓడూరు బూతు సుబ్రమణ్యం, వాకాటి ప్రభాకర్, సర్పంచ్ పండ్లూరు పద్మమ్మ , తిప్పగుంటపాళెం సర్పంచ్ యల్లంటిసుకన్య,యల్లంటిసనత్‌కుమార్‌రెడ్డి, ఏయంసి ఓడూరు యమునమ్మ తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణలో శాసనమండలి విప్



విశాలాంధ్ర- చిల్లకూరు : చేడిమాల గ్రామంలో శుక్రవారం జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణలో శాసనమండలి విప్ మేరిగ మురళి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సర్పంచ్ పండ్లూరు పద్మ అధ్యక్షత వహించారు. మండల కన్వీనర్ యద్దల మధుసూధనరెడ్డి , జడ్పీటీసీ మన్నెం శీనయ్య, తిప్పగుంటపాళెం పిఏసిఎస్ ఛేర్మన్ రాజనేని పిచ్చయ్య నాయుడు, ఏయంసి యమునమ్మ, బూతు సుబ్రమణ్యం, వాకాటి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

గోపాలకృష్ణాపురంకు రోడ్డు సౌకర్యం కల్పించండి

---- ఆర్డీవోకు వినతి ----

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేవీబీపురం మండలం కొత్తూరు పంచాయితీ గోపాలకృష్ణాపురం గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని గిరిజనులు డిమాండు చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తామంతా యానాది కులానికి చెందిన వారమన్నారు. గోపాలకృష్ణాపురంలో మూడు తరాలుగా నివసిస్తున్నప్పటికీ తమ గ్రామానికి పాలకులు రోడ్డు సౌకర్యం కల్పించలేదన్నారు. తమ గ్రామంలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే అంబులెన్సు కూడా రాలేదన్నారు. ఈ కారణంగానే గతంలో పురిటి నొప్పులతో బాధపడుతూ మహిళతో పాటు గర్భంలోని శిశువు మృతి చెందారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. రోడ్డు వసతి లేకపోవడంతో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు వసతి కోసం కలెక్టరు, తహసీల్దారు, మండల అభివృద్ధి అధికారికి ఎన్నో పర్యాయాలు వినతి చేశామన్నారు. అయినా తమ సమస్య తీరలేదన్నారు. గత ఏడాది మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సత్యవేడు శాసనసభ్యులు ఆదిమూలం కు తమ సమస్య వివరించగా రోడ్డు నిర్మాణం కోసం రూ.3లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ నెలలు గడిచిపోయినా ఎటువంటి నిర్మాణము జరగలేదన్నారు. దీంతో తాము తహసీల్దారును సంప్రదించగా రోడ్డు వేయుటకు కావలసిన భూమిని సర్వే చేసి చూపించారన్నారు. అందులో తమ గ్రామస్థులే కష్టపడి చదును చేశారన్నారు. అధికారులు ఇకనైనా స్పందించి గోపాలకృష్ణాపురం గ్రామానికి రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించి సమస్య తీర్చాలని వారు కోరారు. అనంతరం శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద మామల కోటయ్య, టి.మునిరాజు, కె. చెంచు కృష్ణయ్య, టి. మణి, నారాయణ, కె.బచ్చమ్మ, ఎం.బత్తెమ్మ, సరోజనమ్, కె. గుండయ్య తదితరులు పాల్గొన్నారు.

దొంగ ఓట్లను తొలగించాలి: టిడిపి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : సాక్ష్యాదారాలతో పాటు దొంగ ఓట్లను నిరూపిస్తే డిలీట్ చేయలేని స్థితిలో తాశీల్దారులు ఉండటం బాధాకరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి రాజకీయ ఒత్తిళ్లకు భయపడి ఎన్నికలకు సంబంధం కలిగిన అధికారులు దొంగ ఓట్లు నమోదుకు సహకరిస్తున్నట్లు ఆరోపించారు.30 వేలకు పైగా దొంగ ఓట్లు నమోదు చేసినట్లు తాము ఆధారాలు సేకరించి అధికారులకు ఇచ్చిన వాటిని తొలగించటానికి మీనమేషాలు లెక్కించటం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు తమ బాధ్యతలను స్వేచ్ఛగా స్వతంత్రంగా నిర్వహించలేనప్పుడు బాధ్యతలు నుంచి తప్పుకుంటే మంచిదన్నారు ఏ స్థాయిలో దొంగ ఓట్లు నమోదు ప్రక్రియకు అండదండలు అందుతున్నాయో అటువంటి వారిపైన న్యాయపోరాటం చేయటానికి కూడా తాము వెనకాడబోమని హెచ్చరించారు. 2019 ఎన్నికలలో దొంగ ఓట్లతో విజయం సాధించి గద్దెనెక్కిన వారు రక్తం మరిగిన పులులుగా గుర్తించామని 2024 ఎన్నికలలో కూడా అదేవిధంగా గెలవాలంటే కుదరదు అన్నారు. ఇంటి నెంబర్లు లేని ఇండ్లను సృష్టించి వేలాది దొంగ ఓట్లను చేర్పించిన ఘనత చంద్రగిరి అధికారపత్యానికే చెందుతుందని విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి అడ్డదారులలో రాజ్యాధికారం పొందడం కోసం నానా దారులు తొక్కుతున్న వైసీపీకి 2024 ఎన్నికలలో పరాభవం తప్పదన్నారు. వారి అరాచకాలకు సహాయ సహకారాలు అందిస్తున్న అధికారులు ఏ స్థాయిలో ఉండినా వారిని వదిలిపెట్టబోమన్నారు. ఇప్పటికి మించి పోలేదని ఇప్పటికైనా ఎన్నికల బాధ్యత లు నిర్వహిస్తున్న అధికారులు నిష్పక్షపాతంగా నిక్కచ్చిగా ఓటరు జాబితాలను పరిశీలించి దొంగ ఓట్లు, మృతి చెందిన వారి ఓట్లు, డబుల్ ఎంట్రీలను, బ్లరర్ ఫోటోలను,వలస వెళ్లిన వారి ఓట్లను వెంటనే తొలగించాలన్నారు.అదేవిధంగా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను వివిధ పోలింగ్ కేంద్రాలలో జంబ్లింగ్ చేసిన వాటిని సరిదిద్ది ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ న్యాయం కోసం పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, వేమూరు మధు, విప్పర్ల లోకేష్, కత్తి సుధాకర్, వెంకటేష్, దామినేటినాగరాజు,పేరూరుశ్రీను,బాలచంద్రా రెడ్డి, టిడిపి నాయకులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

దొంగ ఓట్లను తొలగించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి

- టిడిపి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : దొంగ ఓట్లు తొలగించి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుపతి రూరల్ మండల తహాశీల్దార్ ను దొంగ ఓట్ల పై వివరణ కోరారు.మృతుల ఓట్లను ఫోటో బ్లరర్స్ , షిఫ్టింగ్ డబుల్ ఎంట్రీలపై పులివర్తి నాని వివరణ కోరారు.పార్టీ ఆదేశానుసారం చంద్రగిరి నియోజకవర్గంలోని 6 మండలాలలో తాశీల్దార్లను స్థానికంగా ఉన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో దొంగ ఓట్లపై లిఖితపూర్వకంగా వివరణ కోరారు.తిరుపతి తహాశీల్దార్ కార్యాలయం ఎదుట పులివర్తి నాని పార్టీ శ్రేణులతో బయటాయించి నిరసన చేపట్టారు. అనంతరం తహాశీల్దారు సుబ్రమణ్యం కు దొంగ ఓట్లతో కూడిన వివరాలు కలిపి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ ఈనెల 4, 5 తేదీలలో జరిగిన ప్రత్యేక ఓటర్ డ్రైవ్ వివరాలు వెల్లడించాలని అధికారులను కోరారు.ఆరు మండలాలతాశీల్దారులు కలెక్టర్లకు ఇచ్చిన నివేదికను ఏ విధంగా వెరిఫికేషన్ చేసారో వెల్లడించాలన్నారు.

విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర - పెళ్లకూరు : శనివారము అనగా తేదీ 11-11-2023 న రెండవ శనివారం కారణంగా ఉదయం 8.30గం.ల నుండి మధ్యాహ్నం 12.30 మధ్య సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా పెళ్లకూరు సబ్ స్టేషన్, శిరసానంబేడు సబ్ స్టేషన్, కండ్రిగ సబ్ స్టేషన్ మరియు చెంబెడు రోడ్డు సబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలియ జేయడమినది.

రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం

- ల్యాండ్, శాండ్, వైన్, మైన్లతో రూ. 3.5 లక్షల కోట్ల దోపిడీ
- రూ. 12వేల కోట్ల సంక్షేమ నిధులు దారి మళ్లింపు
- ఏపీ హేట్స్ జగన్ - ఏపీ నీడ్స్ బాబు
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ధ్వజం

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోందని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం గూడూరులోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ నాయకులు ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు. ధరలు, పన్నులు, ఛార్జీల బాదుడుతో 52 నెలల పాలనలో ఒక్కో కుటుంబంపై మోపిన అదనపు భారం రూ.8, 25, 549,విద్యుత్ ఛార్జీల భారం రూ. 57 వేల కోట్లు మోపారన్నారు. అయినా కరెంటు కోతలు బినామీలకు రూ.2.2 లక్షల కోట్ల విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చారన్నారు. స్మార్ట్ మీటర్లు, విద్యుత్ పరికరాల కొనుగోళ్లలో రూ.15 వేల కోట్ల కమిషన్ తాడేపల్లి ప్యాలెస్ కొట్టేసిందన్నారు. నాసిరకం మద్యం పోసి 35 లక్షల మందిని రోగాల బారిన పడేశారన్నారు. అందులో 30 వేల మంది ప్రాణాలు పోవడం వల్ల వారి భార్యల మాంగల్యాలు మంటకలిశాయన్నారు. మద్యం కమిషన్ ఒక లక్ష కోట్లు తాడేపల్లి ప్యాలెస్కు చేరిందన్నారు. డ్రగ్స్, గంజాయితో యువత నిర్వీర్యమ వుతోందన్నారు. ఈ ఆరోగ్య విపత్తును కప్పెట్టుకునేందుకు ఆరోగ్య - సురక్ష అని జగన్నాటకాలాడుతున్నారని ఆరోపించారు. ఉచిత ఇసుక విధానం రద్దు చేసి, నాలుగు రెట్లు ఇసుక రేట్లు పెంచి, భవన నిర్మాణ రంగాన్ని కుప్పకూల్చి 125 వృత్తులు, వ్యాపారాల్ని దెబ్బతీశాలన్నారు. 30 లక్షల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు.నవరత్నాల పేరుతో నవమోసాలు చేస్తున్నారన్నారు. అమ్మ ఒడికి రూ. 13 వేలు ఇచ్చి నాన్న బుడ్డీలో రూ.70 వేలు కొట్టేస్తున్నారన్నారు. డ్రైవరకు రూ.10 వేలు ఇచ్చి పెట్రోల్, ట్యాక్సు, పోలీసు జరిమానాలతో లక్ష కొట్టేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ నిధులు రూ.1,14,000 కోట్లు దారి మళ్ళించారన్నారు. అన్న క్యాంటీన్, పసుపు-కుంకుమ, నిరుద్యోగభృతి, పండుగ కానుకలు లాంటి 120 సంక్షేమ పథకాలు రద్దు చేశారన్నారు. 14 లక్షల ఎకరాల అసైన్మెంట్ భూములు కాజేస్తున్నారన్నారు.. విశాఖ లోనే రూ. 40 వేల కోట్ల భూములు కబ్జా చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 10 శాతం రిజర్వేషన్ కోతకోసి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారన్నారు. 5 శాతం కాపు రిజర్వేషన్లు రద్దు చేశారన్నారు. విదేశీ విద్యను నీరుగార్చారన్నారు. పంటలకు మద్దతు ధర ఇవ్వనందున రైతులు 51,700 కోట్లు నష్టపోయారన్నారు. కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదీజలాల్లో రాష్ట్ర హక్కులు ధారాదత్తం చేశారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర రైతులకు ద్రోహం చేశారన్నారు. 2016తో పోల్చి చూస్తే 31 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది సాగు తగ్గిపోయిందన్నారు. పీఆర్ 43 శాతం నుండి 23% కోత విధించారన్నారు. చంద్రన్న బీమా రద్దు చేసి కోటి 30 లక్షల మంది అసంఘటిత కార్మికుల పొట్ట కొట్టారన్నారు. ఉద్యోగ కార్మికులకు రూ.31 వేల కోట్లు బకాయిలు, రాష్ట్రానికి రెండు కళ్ళయిన అమ రావతి, పోలవరాన్ని పాడిచేశారన్నారు. భూకబ్జాల కోసం విశాఖపై వాలుతున్నాడ న్నారు. పంచాయతీలు, మున్సిపాలిటీలకు కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్లు దారి మళ్ళించారన్నారు.ల్యాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయి, ఎర్రచందనం దోపిడీ చేసి జగన్రెడ్డి కుటుంబం రూ.3.5 లక్షల కోట్లు కొల్లగొట్టిందన్నారు. వివేకానం దరెడ్డిని క్రూరాతి క్రూరంగా గొడ్డలితో నరికి చంపిన నరహం తకుల్ని తాడేపల్లి ప్యాలెస్ కాపాడుతోందన్నారు. నరహంతకులను కాపాడకపోతే తాడేపల్లి ప్యాలెస్ కుట్రలు బయటపడతాయని భయమన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారు.తన దోపిడీని ఎదుటి వారికి అంటకట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ రెడ్డికి నైజంగా మారిందన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలు తెలుసుకున్నారు. అందుకనే ఏపీ హేట్స్ జగన్ నీడ్స్ బాబు అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పులిమి శ్రీనివాసులు, కొండూరు వెంకటేశ్వర్లురాజు, బిల్లు చెంచురామయ్య, ఎండీ. అబ్దుల్ రహీం, సునీల్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అండగా ఉండాలి: ఎంపీపీ

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని భీముగ నపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న సచివాల యంలో వై ఏపీ నీడ్స్ జగన్ ఈ కార్యక్రమాన్ని మండల సచివాలయ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలం తా అండగా ఉండాలని కోరడం జరిగింది రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి రెండు చేపట్టిన ముఖ్య మంత్రి ఏ ఒక్కరూ లేరని పేర్కొన్నారు భీమ గాని పల్లి పంచాయతీ పరిధిలో ప్రజలకు సంక్షేమ పథకాల అందించడం కోసం 24 కోట్ల 74 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని ఎన్నడు ఏ ప్రభుత్వం ఖర్చు చేసిన పాపాన పోలేదన్నారు ఈ విషయాలన్నీ ఈ సమావేశంలో ఉన్న ప్రజలంతా గుర్తించాలని కోరారు అదేవిధంగా సచివాలయంలో ఈ గ్రామపంచాయతీ పరిధిలో మా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలన్నీ పొందుపరచడం జరిగిందని ఈ విషయాలను ఏ పార్టీ వారైనా సరే వచ్చి చూసుకోవచ్చునని తెలిపారు అదే రీతిలోఇంటింటా సంక్షేమం కార్యక్ర మంలో భాగంగా ఈ పంచాయతీలో ఉన్న ప్రజలందరికీ 57 కోట్ల 77 లక్షల రూపాయలు అం దించడం జరిగిందని తెలియజేశారు ఇవే కాకుండా ఇంకా ప్రజలకు ఏం కావాలి అని తెలుసు కోవడానికి సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారి సమ స్యలు తెల్సుకుని పరిష్కారం చూపుతున్నారన్నారు అదేవిధంగా ప్రతి గ్రామపంచాయతీ సచివాల య పరిధిలో మిగిలి ఉన్న పనుల పూర్తి చేయడం కోసం 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడం జరిగిందని ఈ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలన్నీ మన మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషితో రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నేతృత్వంలో జరుగుతు న్నాయని ప్రజలంతా తెలుసుకొని రాబోయే 2024 ఎన్నికల్లో వారందరికీ అండగా ఉండాలని కోరుతున్నామన్నారు గృహసారథులు కన్వీనర్లు వాలంటీర్లు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని ఇంటింటా తీసుకొని వెళ్లి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలిపే విధంగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి చెంగారెడ్డి వైస్ ఎంపీపీ కోమ్మురి రమణ మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి నాయకులు జయరాం రెడ్డి సర్పంచ్ సుబ్రమణ్యం నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

12 మంది ఎస్సీ,ఎస్టీ మహిళలకు ఆటోలు మంజూరు

చిత్తూరు డీఆర్డీఏ పిడి తులసి

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో ఉన్నతి ద్వారా స్వయం సహాయక సంఘాల్లోని అర్హత కలిగిన 12 మంది ఎస్సీ ఎస్టీ మహిళలకు ఆటోలు మంజూరు చేసినట్లు చిత్తూరు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ తులసి తెలిపారు. వడ్డీ లేని రుణాల ద్వారా ఈ ఆటోలను పంపిణీ చేయను న్నట్లు పేర్కొన్నారు. ఈ రుణాలకు ఎంపికైన లబ్ధిదారులకు సెర్ప్ ఆధ్వర్యంలో ప్రస్తుతం విజయ వాడలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈశిక్షణలో భాగంగా ఆటోలో ఎలానడపాలి అనే విషయాలపై రవాణా శాఖ అధికారుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. విజయవాడలో లబ్ధిదారులకు శిక్షణ పూర్తి అయిన తర్వాత వారు ఎంపిక చేసుకున్న ఆటోలను నేరుగా లబ్ధిదారుల ఇంటికే చేర్చడం జరుగుతుందని, రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వచ్చేనెల ఆరో తేదీన ప్రారంభించనున్నట్లు పీడీ తెలిపారు.

ఈ - పంట నమోదు - ధృవీకరణ పత్రాలు రైతులకు అందజేత

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని 13 రైతు భరోసా కేంద్రాలలో ఖరీఫ్ 2023లో రైతులు సాగు చేసిన పంటలను ఈ పంట నమోదు చేయడం జరిగిందన్నారు. సోమల మండలం మొత్తం 3396 మంది రైతులకు గాను 8235 ఎకరాలు ఈ పంట నమోదు చేయ డం జరిగింది. ఈ - పంట నమోదు సంబంధించిన ఈ పంట నమోదు ధృవీకరణ పత్రాలను నేటి నుండి ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతుకు సంబంధిత రైతు భరోసా కేంద్రం అధికారి ఒక కాపీ ఇచ్చి 2 వ కాపీలో వారి దగ్గర ఇచ్చినట్టుగా సంతకం చేయించుకుని రైతు భరో సా కేంద్రం లో ఫైల్ చేసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతుకి పంట నమోదు వివరాలను ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ వారి రైతు మొబైల్ కు డిజిటల్ రూపంలో పంపించడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్క రైతు ఈ విషయాన్ని గమనించగలరని సోమల వ్యవసాయ అధికారి సుధాకర్ తెలిపారు.

తక్కువ సమయంలోనే టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్‌కు మంచి పేరు

విశాలాంధ్ర - కార్వేటినగరం : తక్కువ సమయంలోనే గీడు నెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూ చురుకుగా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారని జిల్లా తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి బీగాల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా గ్రామాలలో తిరిగి సమస్యలను అడిగి తెలుసుకుని ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాను అని ఓటర్లను కోరినట్లు పేర్కొన్నారు. కార్వేటి నగరంలో చంద్రబాబు నాయుడు 60 అడుగుల కటౌట్ ను ఆవిష్కరించారు. అయితే పంచాయతీకి డబ్బులు కట్టాలని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ఆరోపించారు. దీనికి అన్నిటికీ మంత్రి నారాయణస్వామి సహకారంతోనే జరుగు తుందన్నారు. 20 24 లో రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడం తథ్యమని జోస్యం చెప్పారు.

దొంగ ఓట్లు తొలగించాలి

తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన టీడీపీ,జనసేన

విశాలాంధ్ర - యర్రావారి పాలెం: యర్రావారి పాళ్యం మండలం తహసీల్దార్ కార్యాలయం ఎదుట దొంగ ఓట్లను తొలగించాలంటూ యర్రావారిపాలెం టీడీపీ జనసేన మండలపార్టీ ఆధ్వర్యంలో నిరసనకు దిగారు.దొంగ ఓట్లు తొలగించాలి ప్రజాస్వామ్యాన్ని కాపా డాలి అంటూ నినాదాలు చేశారు.నకిలీ ఫామ్ 6,7, అప్లై చేసిన వాళ్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.తహసీల్దార్ దస్తగిరయ్యకు కొత్త ఓట్ల నమోదు మరణించిన ఓట్లు గురించి వివరాలు అడిగి తెలుసుకుని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ప్రభుత్వ ఉద్యోగులకు పనికి ఎటువంటి ఆటంకం కలగకుండా తహసీల్దార్ కార్యాలయం వద్ద టీడీపీ జనసేన నాయకులు ,కార్యకర్తలు కలిసి శాంతియుత నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం మండల టీడీపీ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న వారికి జరిమానా

విశాలాంధ్ర - పలమనేరు : మున్సిపాలిటీలోని ఎం బి టి రోడ్ లో గల జనరల్ స్టోర్స్, సంత ఎగి బేకరీ తదితర ప్రాంతాలలో సచివాలయ సిబ్బంది మున్సిపల్ శాఖ సంయుక్తంగా తనిఖీ చేశారు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు విక్రయిస్తున్న దుకాణ యజమానులో వారికి 2,500 రూపాయలు జరిమానా విధించారు. ఇలాగే తాము ప్రతిరోజు దుకాణాలలో తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. అందువలన ఎవరు కూడా ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు విక్రయించరాదని వారు తెలిపారు. పట్టణంలో పూర్తిగా ప్లాస్టిక్ను నిషేధించడం జరుగుతుందని వారు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

గంట వ్యవధిలోనే మృతుడు వివరాలు సేకరించిన ఎస్ఐ

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు: గంగాధర నెల్లూరులో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందారు. సుమారు గంట వ్యవధిలోనే మృతుడు వివరాలను సేకరించారు. ఎస్.ఐ.రామాంజ నేయులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గంగాధరనెల్లూరు లోని బస్టాప్ కూడలి నుంచి శు క్రవారం ఉదయం గుర్తు తెలియని ఓ వ్యక్తి చిత్తూరు వైపు నడిచి వెళుతుంటే పెట్రోల్ బంక్ వద్ద అకస్మాత్తుగా కింద పడిపోయాడు. ఎవరో వ్యక్తి కింద పడిపోయాడని స్థానికులు వచ్చి చూసే లోపే అప్పటికే మృతి చెందినట్లుగా స్థానికులు గుర్తించారు. ఈ విషయం పై పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. కాగా మృతి చెందిన వ్యక్తి తిరుపతి జిల్లా పాకాల మండలం మిట్ట గాదంకి గ్రామానికి చెందిన చెంగయ్య కుమారుడు నాగభూషణం (38)గా గుర్తించామన్నారు. ఈయన టీటీడీ విజిలెన్స్ శాఖలో 15 ఏళ్ళుగా విధులు నిర్వహించేవాడని, వివాదంగానో నాలుగు నెలల క్రితం ఉద్యోగం నుండి సస్పెండ్ అయినట్లు, ఈయనకు ఒక అమ్మాయి, అబ్బాయి ఉన్నట్లు సమాచారం తెలిసిందని ఎస్ ఐ పేర్కొన్నారు.

ఇజ్రాయిల్ మారణ హోమాన్ని ఖండించండి: సిపిఐ

విశాలాంధ్ర-చిత్తూరు: గాజా, పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా వామపక్ష జాతీయ పార్టీల పిలుపు మేరకు సిపిఐ ఆధ్వర్యంలో చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ గత ఒక నెల రోజులుగా పాలి స్తీనా,గాజా ప్రజలపై ఇజ్రాయిల్ దాడి చేయడాన్ని మారణ హోమాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. అమెరికా సామ్రాజ్యవాదానికి మోడీ ప్రభుత్వం ఇజ్రాయిల్ కు మద్దతు పలుకుతూ దేశాల మధ్య చిచ్చు పెడుతూ మారణ హోమాన్ని సృష్టించడం బాధాకరమన్నారు. పాలస్తీనా ప్రజ లపై యుద్ధాన్ని ఆపాలని ప్రపంచ శాంతిని కాపాడాలని అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని నినాదాలు చేశారు పాలస్తీనా ప్రజలపై యుద్ధం చేస్తున్న ఇజ్రాయిల్ కు భారత ప్రభుత్వం మద్దతు పలక డం దురదృష్టకరమన్నారు పాలస్తీనాలో యుద్ధంలో 10000 వేల మంది చనిపోయారని వారిలో మహిళలు, పిల్లలు ఉన్నారని ఆవే దన వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితిలో తక్షణం యుద్ధ విరమణ పాటించాలని తీర్మానం ప్రవేశపెడితే, మోడీ ప్రభుత్వం స్తబ్దతగా ఉంటూ ద్వంద ప్రమాణాలు పాటిస్తుంద న్నారు. బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నప్పటి నుండి పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఉన్న భారత విదేశాంగ విధానానికి మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి సభ్యులు దాసరి చంద్ర, కే. రమాదేవి, హెచ్. బాలాజీ రావు, పి.గజేంద్ర బాబు, కె .చంద్రయ్య లు పాల్గొన్నారు.

పలమనేరులో మరల వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు మున్సిపాలిటీకి సంబంధించిన 13,14,5,6,7 వార్డులకు సంబంధించిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ సమావే శమైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ పటిష్టత, 2024 ఎన్నికలలో వైఎస్సార్ సీపీ జెండా మరలా పలమనేరులో ఎగురవేసే దిశగా నాయకులకు కార్యకర్తలకు నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో ప్రతి ఒక్కరూ కష్టపడి పార్టీ కోసం పనిచేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయ స్ జగన్మోహన్ రెడ్డి మరల సీఎం కావాలన్నదే తన ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్, ము న్నా, మూర్తి,నాగరాజ్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు వెంటనే ఇళ్ల పత్రాలు మంజూరు చేయాలి

--- యుగంధర్ పొన్న ---

విశాలాంధ్ర- వెదురుకుప్పం:లబ్ధిదారులకు వెంటనే ఇళ్ల పత్రాలు మంజూరు చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పొన్న యుగంధర్ అన్నారు.శుక్రవారం మండలం లోని టికేఎం పురం పంచాయతీ టిఆర్ పురం గ్రామానికి చెందిన కొంతరు లబ్ధిదారులకు సవరణ్యాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో ఇంటి పట్టాల ఇవ్వక పోవడం వలన వారికోసం నిరసన దీక్ష నిర్వహించారు, ఈ సందర్భం గా యుగంధర్ మాట్లాడుతూ ఇది ఆరంభ నిరసన మాత్రమేనని, అవసరం నిరాహార దీక్ష ద్వారా ముగింపు పలుకుతానని, తద్వారా పేదలకు మేలు చేయడమే తన లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. టి ఆర్ పురం లబ్ధిదారులకు వెంటనే ఇళ్ల పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తేదివారు ఇంటి పట్టా పొందడం తమ హక్కు అని తెలిపారు. ఈ గ్రామంలో గడపగడప కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి పిర్యాదు చేసి ఏడాది గడిచిపోతున్నా స్పందన లేదన్నారు.ఈక్రమంలో టిఆర్ పురం గ్రామస్తులతో సాయంత్రం వరకు నిరసన చేశారు.ఈకార్యక్రమంలో యతీశ్వర్ రెడ్డి,మోహన్ రెడ్డి,సతీష్,పురుషోత్తం,గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు

విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలంలోని టీ.వడ్డూరు గ్రామం నందు పలమనేరు సబ్ యూనిట్ అధికారి జయశంకర్ గ్రామాన్ని డ్రైడేలో భాగంగా సందర్శించడం జరిగినది. ఇందులో భాగంగా గ్రామము నందు మురుగునీరు రోడ్ల పైన వదలడం వలన వీధులన్నీ కలుషితమై మురికి నీటితో అపరిశుభ్రంగా ఉండడము గమనించారు. ఇంటి చుట్టుపక్కల మురుగు నీరు ప్రవహించి అపరిశుభ్రంగా ఉంటున్నది. ఈ విధంగా ఉండడం వలన దోమలు గుడ్లు పెట్టి అవి అడల్ట్ దోమ గా మారి గ్రామంలో మలేరియా చికెన్ గున్యా ఫైలేరియా డెంగ్యూ వ్యా ధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమ త్తమై వారి వారి గృహములలో నిలువ ఉండు మురుగునీరును ఇంకుడు గొయ్యలు తవ్వుకొని వాటి యందు మురుగునీరులు ప్రవహించినట్లు చేసుకుని అలాగే మురుగునీటి కాలువలలో చెత్తాచెదారం వ్యర్థమైన ప్లాస్టిక్ పదా ర్థాలను అందులో వేయకుండా సులభంగా మురుగు నీరు ప్రవహించి నట్లు ప్రతి పౌరుడు తన బాధ్యతగా భావించి గ్రామమునందు మురు గునీటి సమస్యను పరిష్కరించాలని వారికి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది భారతి,సమ్మ, ఆశలు గుణవతి, సవిరా, శివమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ పంట నమోదు ధృవీకరణ పత్రాలు తీసుకోండి

విశాలాంధ్ర -తొట్టంబేడు: రైతులు ఈ-క్రాప్ పంట నమోదు ధృవీకరణ పత్రాలు తీసుకోవాలని తొట్టంబేడు మండల వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మండలం లోని రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు పంట నమోదు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సురేంద్రరెడ్డి మాట్లాడుతూ... తొట్టంబేడు మండలంలో ఖరీఫ్ 2023 సీజనులో 5851.65 ఎకరాలలో 2,424 మంది రైతులకు ఈ-క్రాప్ యాప్ నందు పంట నమోదు పూర్తి చేశామన్నారు. ఇందుకు సంబంధించి మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో సామాజిక తనిఖీ నిర్వహించి... వచ్చిన అభ్యంతరాలను సవరించి తుది జాబితాను ప్రతి రైతు భరోసా కేంద్రములో ఉంచామన్నారు. ఖరీఫ్ 2023 సీజనులో పంట నమోదు చేసుకున్న రైతులకు ఈ నెల 7 వ తేదీ నుంచి పంట నమోదు ధృవీక రణ పత్రాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నా మ న్నారు. మండలంలోని రైతులు తమ రైతు భరోసా కేంద్రాల అధికారులను సంప్రదించి ఈ-క్రాప్ పంట నమోదు ధృవీకరణ పత్రాలను తీసుకోవాలని ఆయన కోరారు.

స్మశాన వాటికలో అభివృద్ధి పనులకు భూమి పూజ

విశాలాంధ్ర -చిత్తూరు : నగరంలోని కైలాసపురం స్మ శాన వాటికలో పలు అభి వృద్ధి కార్యక్రమాలకు శ్రీకా రం చుట్టినట్లు ఎమ్మెల్యే ఆర ణి శ్రీనివాసులుచెప్పారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివా సులు, మేయర్ ఎస్ అముద, కమిషనర్ అరుణ పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. నగరంలోని కైలాసపురం కైలాసధామంలో నగర ప్రజల సౌకర్యా ర్థం ఆధునిక సౌకర్యాల కల్పనకు చర్యలు ప్రారంభించినట్లు చెప్పా రు. స్మశాన వాటికలో గ్యాస్ ఆధారిత ఎలక్ట్రిక్ దహన వాటిక, ఇతం త్రా అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు వివరించారు. అభివృద్ధి పను ల్లో నగరపాలక సంస్థతో పాటు లైన్స్ క్లబ్ ఆఫ్ చిత్తూరు గోల్డ్, ఆర్య వైశ్య సంఘము, ఇతర సంఘాలు భాగస్వాములు కావడం అభినం దనీయమన్నారు. స్మశాన వాటికలో అభివృద్ధి పనులకు లైన్స్ క్లబ్ ఆఫ్‌గోల్డ్,ఆర్యవైశ్యసంఘాలుతమవంతువిరాళాలనుఅందించాయి. కార్యక్రమంలోపలువురుకార్పొరేటర్లు,లైన్స్‌క్లబ్ఆఫ్ చిత్తూరుగోల్డ్,ఆర్య వైశ్యసంఘము,ఇతరసంఘాలసభ్యులు,స్థానికప్రముఖులుపాల్గొన్నారు

సదుంలో వై ఏపీనీడ్స్ జగన్ కార్యక్రమాలు

విశాలాంధ్ర - సదుం : సదుం మండలం సదుం సచివాలయం 1 పరిధిలో మొదలైన వై ఏపి నీడ్స్ జగన్ డోర్ టూ డోర్ ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీరాం భ్రమీల చౌడేశ్వరి టెంపుల్లో పూజ చేసి లాంఛనంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పెద్దిరెడ్డి ప్రారం భించారు, సదుం జడ్పీటీసీ శ్రీ సోమశే ఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ రెడ్డె ప్ప రెడ్డి, సదుం మండల జేసీఎస్ ఇంచార్జి ప్రకాష్ రెడ్డి, సదుం సర్ప ంచ్ ఉషారాణి, ఎంపీటీసీ ఆనంద, వైస్ సర్పంచ్ మదన్ మోహన్ రెడ్డి, బోయకొండ ఆలయ కమిటీ సభ్యులు భాస్కర రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, మాజీ సర్పంచ్ సయ్యద్ బాషా, పార్టీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యు లు, సచివాలయ కన్వీనర్లు గృహ సార థులు, వాలంటీర్స్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

అనెమ్మగారిపల్లి సచివాలయంలో దసరా పండుగ

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం అనెమ్మ గారిపల్లి లోని సచివాల యంలో శుక్రవారం దసరా పండుగ జరిపారు. సచివాల యం, రైతుభరోసా హెల్త్ సెంటర్ నం దు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ రమణా రెడ్డి, డాక్టర్ బాలాజీ, పంచాయతీ కార్యదర్శి లు మసూద్ బేగం,లలిత,సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

జిజేఎమ్ చారిటబుల్ ఫౌండేషన్‌చే దీపావళి కానుక

విశాలాంధ్ర - గుడిపాల : జి జే ఎమ్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దీపావళి సందర్భంగా టపాసులు స్వీట్లు పంపిణీ దీపావళి సందర్భంగా జి జే ఎమ్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ గురుజాల జగన్మోహన్ నాయుడు దీపావళి సందర్భంగా మండ లంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రభుత్వం ఉద్యోగులకు పత్రిక విలేకరులకు టపాసులు మరియు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దీపావళి పండు గను మండలంలోని ప్రజలు ఘనంగా జరుపు కోవాలని కోరు కున్నారు, ఈ కార్యక్రమంలో గురుజాల చెన్నకేశవ నాయుడు రాష్ట్ర అధికార ప్రతినిధి గోల్ల హేమాద్రి నాయుడు మాజీ జెడ్పీటీసీ సమితి మురళి నాయుడు మండల ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ యువత అధ్యక్షులు శంకర్ చౌదరి మాజీ సర్పంచ్ ఉదయ మధుసూదన్ రవి నాయుడు పయిని కార్యదర్శి కిట్టు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేటూరులో పోలీసుల పర్యటన: ఎస్పై

విశాలాంధ్ర -సోమల: సోమల మండలం లోని పేటూరు లో జిల్లా అధికారులు ఆదేశాల మేరకు సోమల పోలీసులు పల్లె నిద్రను శు క్రవారంరాత్రినిర్వహించారు. ఈ క్రమంలో గ్రామస్తులను ఉద్దే శించి ఎస్.ఐ.నరసింహులు మాట్లాడుతూ చట్టాలగురించి వారికి సవివ రంగా వివరించారు. అలాగే చట్టవ్యతిరేకమైన కార్యక్ర మాల ను చేస్తే ఎలాంటి శిక్షలు పడుతాయో వివరించి అవగాహన కల్పిం చారు. ఈకార్యక్రమంలోకానిస్టేబుల్‌రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

అపోలో ఆధ్వర్యంలో ముక్కంటికి పట్టు వస్త్రాలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: చెన్నైలోని అపోలో ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి వారికి పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ పట్టు వస్త్రాలను మాజీ ధర్మకర్తల మండలి సభ్యురాలు డాక్టర్ ప్రమీలమ్మ ఆలయ అధికారులకు అందజేశారు. దీపావళి పండుగను పురస్కరిం చుకుని చెన్నై అపోలో ఆస్పత్రి వారు ప్రతి యేటా శ్రీకాళహస్తీశ్వర స్వామికి పట్టు వస్త్రాలను అందిస్తుంటారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా పట్టు వస్త్రాలు అందించారు.

జగనన్న పాలనలలోనే రాష్ట్ర సుభిక్షం

విశాలాంధ్ర - కార్వేటినగరం: జగనన్న పాలనలోనే రాష్ట్రం సుభింగా ఉందని ఎంపీపీ లతబాలాజీ,మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సచివాలయ -2 ఆవర ణంలో ఆంధ్రప్రదేశ్కు జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సర్పంచ్ ధనంజయవర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డితోనే సాధ్యమని అన్నారు. సీఎం అందిస్తున్న సుపరి పాలనతో రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం విస్తృతంగా సాగుతుం దన్నారు.ప్రజల కష్టాలు తెలుసుకున్న వ్యక్తిగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని వివరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ కార్వేటినగరం మండల కేంద్రంలో ఒక్క సచివాయాలనికి అభివృద్ధికోసం రూ. 18 కోట్ల 24 లక్షలు వెచ్చించిందిన ఘనత జగనన్నదేనని గుర్తు చేశారు. ఇలాంటి సంక్షేమాలు మళ్లీ అందాలంటే మన రాష్ట్రానికి మళ్లీ జగనన్నే సీఎం కావాలని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. అనంతరం సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం కేటాయించిన నిధులు, లబ్ధిదారుల వివరాలతో కూడిన డిసె బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పద్మసరస్సు ఎస్టీ కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ పురంధర్, సింగిల్విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, ఎంపీపీ వైస్ చైర్మన్ గోపి,ఎంపీటీసీ వెంకటేష్, పద్మనాభశెట్టి, చందురాజు, మోహన కుమారి, అంబిక, పట్టణ మురళీ, పట్టణ అధ్యక్షుడు శివప్రకాష్ మొదలి,రత్నంరెడ్డి, మురళీ, పలువురు గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పలువురు పాల్గొన్నారు.

15వ మహిళా మహాసభలను జయప్రదం చేయండి

---- రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు విజయ గౌరీ ----

విశాలాంధ్ర - పుంగనూరు: నంద్యాలలో ఈనెల 17 18 19 తేదీల లో జరుగు సిపిఐ మహిళా సమైక్య 15 వ మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ రాష్ట్ర మహిళ కార్యవర్గ సభ్యులు విజయ గౌరీ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామ్మూర్తి తో కలిసి శు క్రవారం రోజున పట్టణంలోని భగత్ సింగ్ కాలనీ రామ్ నగర్ కాలనీలో ప్రచారం చేయడం జరిగింది అనంతరం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో 15 మహాసభ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా విజయ గౌరీ మాట్లాడుతూ మహిళా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా స్వేచ్ఛ సమానత్వం కోసం మహిళల స్థితిగతులలో మార్పు కోసం ఈ సభ నిర్వహించడం జరుగుతున్నదని ఆమె తెలియజేశారు మహిళా విద్యావంతులు మేధావులు తరలివచ్చి మహిళల సంక్షేమం కోసం సూచనలు చేయాలని తెలుపుదీయడం జరిగింది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళా లోకం తరలి వచ్చి మహిళల ఐక్యతను చాటుతుం దా న్నారు ఈ కార్యక్రమంలో మహిళా సభ్యులు జయుల బుజ్జి వెంకటి మ్మాబు వెంకటమ్మ మునెమ్మ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ బలోపేతానికి అడుగులు

---- బీసీవై పార్టీ అధినేత బి.రామచంద్ర యాదవ్ ----

విశాలాంధ్ర - పుంగనూరు: ఉమ్మడి కర్నూలు జిల్లాలో బీసీవై పార్టీ బలోపేతానికి అడుగులు వేస్తుందని పార్టీ జాతీయ అధ్యక్షులు బి రామచంద్ర యాదవ్ కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమో దు కార్యక్రమం వేగవంతంగా జరుగుతోంది. వివిధ పార్టీల్లోని నాయ కులు బీసీవై పార్టీ పట్ల ఆకర్షితులు అవుతున్నారు. ఈ క్రమం లోనే పార్టీ వివిధ జిల్లాల్లోని ముఖ్య నేతలతో సమావేశాలను నిర్వ హిస్తూ పార్టీ క్షేత్ర స్థాయిలో బలోపేతానికి చర్యలు చేపడుతున్నామన్నారు కర్నూలు జిల్లాలో బీసీవై పార్టీకి ఆదరణ బాగా రావడం జరిగిందని తెలియజేశారు ఆ జిల్లాలోని వివిధ రాజకీయ పక్షాల నేతలు బీసీవై పార్టీ చేరేందుకు సన్నద్ధం అవుతున్నారు. ఈ క్రమంలోని కర్నూలు జిల్లాలో పర్యటించడం జరిగిందన్నారు.ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన సీనియర్ వైసీపీ నాయకుడు రఘురామయ్య ఆహ్వానం మేరకు రామచంద్ర యాదవ్ జవేళ నందికొట్కూరు గ్రామానికి వెళ్లారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై రఘురామయ్యతో పాటు ఇతర నాయకులతో చర్చించారు. అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో నియోజకవర్గ, మండల కమిటీల ఏర్పాటు దిశగా నేతలు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరే క విధానాలపై పోరాటం, నిరసన కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు పార్టీ సభ్యత్వం, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజల్లో మమేకం అవుతూ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, బీసీవై పార్టీ చేయబోయే కార్యక్రమాలు వివరించాలని తెలియజేశారు. ఎన్నికల నాటికి ఎలా ముందుకు వెళ్లాలి అనే దాన్ని నేతలకు దిశానిర్దేశం చేశారు. తొలుత నందికొట్కూరుకు విచ్చేసిన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ కు పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ స్కూల్‌లో దీపావళి

విశాలాంధ్ర -పలమనేరు: పట్టణ సమీపం గంగవరం మండలంలోని శ్రీచైతన్య చిల్డ్రన్స్అకాడమీ స్కూల్ నందు ముందస్తు దీపావళి ఉత్స వాలు జరిగాయి. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు "నరకాసుర వధ " నాటికను ప్రద ర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... దీపావళి పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు.దీపావళి ఉత్సవాలను విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఎంతో ఆనంద ముగా బాణాసంచా కాలుస్తూ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ స్వామి రెడ్డి, ఏ. ఓ సుబ్రహ్మణ్యం రెడ్డి మరియు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: ఎంపీపీ

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి మండల స్థాయి అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు ఈ కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు అన్ని శాఖలకు సంబంధించి అధికారులు అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకతీతంగా లబ్ధి చేకూరేల ప్రతి అధికారులు చూడాలని ఆయన తెలిపారు ఆయా పంచాయితీ సర్పంచులు ఎంపీటీసీలు నాయ కులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరగా తీన పరిష్క రించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సుబ్బ భాగారెడ్డి వైసిపి మండల కన్వీనర్ బాగారెడ్డి వైస్ ఎంపీపీ జీడీ బాబు సర్పంచులు ఎంపీటీసీలు మండల స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా విజయం బిజినెస్ స్కూల్లో దీపావళి సంబరాలు

విశాలాంధ్ర- చిత్తూరు: విజయం బిజినెస్ స్కూల్లో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు ఎంబీఏ ఎంసీఏ విద్యార్థులు శుక్రవారం రోజున ఘన ంగా జరిపారు . ఈ సందర్భంలో విజయం విద్యాసంస్థల అధినేత డా. తేజోమూర్తి మాట్లాడుతూ చీకటి సిరాశ నిస్పృహలకు, అజ్ఞానానికి గుర్తుగా భావిస్తా రని కాంతి ఉత్సాహానికి ప్రతీక అని, అజ్ఞానమనే చీకటి నుంచి విజ్ఞాన మనే వెలుగులోనికి పయనించి జీవితములో కొత్త అర్థాలు వెతుక్కోవాలని తెలిపే ఉద్దేశ్యమే దీపావళి అని విద్యార్థులకు తెలియచేస్తూ విద్యార్థులందరూ వెలుగు వైపు పయనించి మీ మీ జీవితాలలో వెలుగు నింపాలని ఆశించారు. అకాడమిక్ డైరెక్టర్ శైల జామూర్తి మ ఈ సందర్భంగా విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మురళి కృష్ణ శేషగిరిరావు, శ్రీనివాస్ ఇతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

డిగ్రీ కళాశాలలో అకౌంట్స్ దినోత్సవం

విశాలాంధ్ర - పాకాల : స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కామర్స్ విభాగం ఆధ్వర్యంలో అకౌంట్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కామర్స్ విభాగం అధిపతి మాసలామణి మానవ జీవితంలో అకౌంట్స్ ప్రాధాన్యతను వివరించారు. అకౌంట్స్ లోని వివిధ రకాలైన ఫైనాన్షియల్ అకౌంట్, మేనేజ్మెంట్ అకౌంట్స్ ,టాక్స్ అకౌంట్స్, కాస్ట్ అకౌంట్స్ లను గురించి విద్యార్థులకు వివరించారు. ఆధునిక కాలంలో అకౌంట్స్ చదివిన విద్యార్థులకు మంచి వేతనంతో కూడిన ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని కావున విద్యార్థులందరూ అకౌంట్స్ కు సంబంధించిన కోర్సులను చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మోహన్ బెహరా, ఈశ్వర్ బాబు , వినోద్ ,లక్ష్మీప్రసన్న ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్: నగిరి నియోజకవర్గంలోని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్.కె .రోజా నగరి గ్రామీణ మండలం తెరణి గ్రామానికి చెందిన మోహన్ కుమార్ అనే రోడ్డు ప్రమాద బాధితునికి శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 3.20 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు. తెరణి గ్రామానికి చెందిన మోహ న్ కుమార్ జూన్ 29 వ తేదిన రోడ్డు ప్రమాదంలో గాయపడి రాయ వెల్లూరు సి.ఎం.సి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విష యమై స్పందించిన రాష్ట్ర మంత్రి శ్రీమతి ఆర్.కె.రోజా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం మంజూరు చేయించారు. భాధిత కుటుంబ సభ్యులు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో స్థానిక వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా దీపావళి సంబరాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: స్థానిక చంద్రగిరిలో ఉన్న శ్రీచైతన్య స్కూల్లో దీపావళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ జమీలా భాషా మాట్లాడుతూ భారతదేశం అంటే సంస్కృతి సాంప్రదాయాలకి నిలయ మని అందులో పండుగలు ఒక భాగమని దీపావళి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని అమ్మవారి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఏ జి.యం సురేష్ విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ బాణాసంచా పేల్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్ర మాలు చూపరులను విశేషంగా ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, యాస్మిన్, కిషోర్ కుమార్ ఉపాధ్యాయబృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ ఆసుపత్రిని ప్రారంభించిన మేయర్

విశాలాంధ్ర -తిరుపతి క్రైమ్ : తిరుపతి నగరంలో నూత నంగా ఏర్పా టు చేసిన స్వర్ణ హాస్పిటల్ ను తిరుపతి కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష ప్రారంభించారు. స్థానిక లీలామహల్ సర్కిల్ సమీపంలోని కొర్లగుంట ఎస్బిఐ బ్రాంచ్ ఎదురుగా ఏర్పాటుచేసిన ఆస్పత్రి ప్రాంగణంలో విలేక రులతో మాట్లాడుతూ వైద్యరంగంలో అనుభవం గడిచిన డాక్టర్ రాజే ష్ కుమార్ స్వర్ణ హాస్పిటల్ ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిం చేందుకు మరో ముందడుగు వేయడం అభినం దనీయమన్నారు. ఎందుకంటే ఆసుపత్రి అధినేతలు డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ 15 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ఉద్దేశంతో చిన్న క్లినిక్ ను ప్రారంభించామన్నారు. అప్పటినుంచి అందరికీ నాణ్య మైన వైద్యం అందిస్తూ రోగులు వారి కుటుంబ సభ్యుల మనలను పొం దామన్నారు. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి అత్యధిక సౌకర్యాలతో మల్టీ స్పెషల్ వైద్య సేవలతో నూతన భవనాన్ని ఏర్పాటు చేశామ న్నారు. గైనకాలజీ, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్ , అత్యవసర వైద్య సేవలతో పాటు ఎక్స్ రే, స్కానింగ్, ల్యాబ్లేటరీ సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. త్వరలో ఆర్తో విభాగాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 24 గంటలు అన్ని వ్యాధులకు అత్యవసర వైద్య చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ మునిశేఖర్, పలువురు వైద్యులు, ప్రముఖులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

14న సామాజిక తనిఖీ బహిరంగ సభ

విశాలాంధ్ర-తొట్టంబేడు: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 16వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సమావేశము ఈ నెల 14వ తేదీ మంగళవారం ఉదయం 10గంటలకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు ఆ శాఖ ఏపీవో సుజాత తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సామాజిక తనిఖీ బహిరంగ సభకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆమె కోరారు.

దొంగ ఓట్లు వెంటనే తొలగించాలి

విశాలాంధ్ర - పాకాల : ఓటర్ లిస్టులోని నకిలీ ఓట్లను వెంటనే తొలగించాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఓటర్ లిస్టులోని అక్రమాలకు నిరసనగా శుక్రవారం ఉదయం టిడిపి మండల కన్వీనర్ నాగరాజ నాయుడు ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ లోని నకిలీ ఓట్లను వెంటనే తొలగించాలని అర్హులైన ఓటర్లను జాబితాలో చేర్చాలని తెలిపారు .నకిలీ ఫారం -6, ఫారం - 7 లను వినియో గించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపా డాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పల్గుణ కుమా ర్ నాయకులు రెడ్డి ప్రసాద్ ,ఈశ్వర్ చౌదరి , డేవిడ్ సురేష్, రావిళ్ళ మోహన్,ఉమాపతి,ప్రసాద్‌రావు,లక్ష్మీపతి,కోటేశ్వర్‌నాయుడు,చిన్నబ్బనా యుడు,వి.వి.చౌదరి,శరవణ,గోకుల్,రమేష్,రాజేంద్ర పాల్గొన్నారు.

పంట పొలాలపై ఏనుగుల దాడి

వరి, అరటి ,కూరగాయల పంటలు ధ్వంసం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం ఈ పాలగుట్టపల్లి గ్రా మ పంచాయతీలలోని పంట పొలాలపై గురువారం రాత్రి ఏనుగుల గుం పు దాడి చేసి వరి, అరటి, కూరగాయల పంటలను ధ్వంసం చేశాయి . అప్రమత్తమమైన రైతులు అరుపులు, కేకలు వేస్తూ టపాకా యలు పేల్చడంతో ఏనుగులు అడివి దారి పట్టాయి. సమా చారం అందుకున్న అటవీ శాఖ అధికారులు శుక్రవారం సంఘటన స్థలానికి చేరుకొని ధ్వంసమైన పంటలను పరిశీలించారు. వెంకటరా మపురంకు చెందిన బాలరాజు నాయుడు, పాలగుట్టపల్లికి చెందిన రఘునాథరెడ్డి, గురప్ప నాయుడు లు సాగుచేసిన వరి, టమోటా, అరటి పంటలు పూర్తిగా ధ్వంసం అయినట్లు గుర్తించారు .బాధిత రైతులు నుండి పంట సాగు వివరాలు నమోదు చేసుకున్నారు.

శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా

ధ్వజారోహణం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారో హణం నిర్వహించారు.ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, అభిషేకం జరిపారు. అనంతరం నాలుగుమాడ వీధుల్లో తిరు చ్చి ఉత్సవంజరిపి, ధ్వజస్థంభ తిరుమంజనం నిర్వహించి బ్రహ్మో త్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గరుత్మంతుని చిత్రం ఉన్న ధ్వజ పటాన్ని ఆరోహణం చేశారు.టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి దంపతులు, జేఈవో సదా భార్గవి, జేఈవో వీరబ్ర హ్మం దంప తులు, డిప్యూటీ ఈవో గోవింద రాజన్, విజివో బాలి రెడ్డి, ఉద్యాన విభాగం డైరెక్టర్ శ్రీనివాసులు,పాంచరాత్ర ఆగమ సలహాదారు శ్రీనివాసా చార్యులు, కంకణ భట్టార్ మణికంఠ స్వామి, అర్చకులు బాబు స్వామి, వేంపల్లి శ్రీను స్వామి పాల్గొ న్నారు.అనంతరం ఈవో ఎవి ధర్మారెడ్డి జేఈవో లతో కలసి శుక్రవారపు తోటలో ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్ర దర్శ న, శిల్పకళా శాల ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, తిరు మల -తిరుపతి స్పిరుచువల్ సొసైటీ ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన శాలను ప్రారంభించారు.ప్రతి భక్తుడికి దర్శనం కల్పిస్తాం. ఈ సందర్భంగా ఈవో ఎవి ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, శుక్రవారం ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారం భమయ్యా యని చెప్పారు. మాడ వీధుల్లో ఉండే ప్రతి భక్తుడికి వాహన సేవ దర్శనం కల్పిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భం గా అమ్మ వారి దర్శనం కోసం వచ్చే భక్తులందరికీ మూల మూర్తి దర్శనం చేయించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బ్రహ్మోత్స వాల్లో ముఖ్యమైన గజ వాహన సేవ, పంచమీ తీర్థం కు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని, ఇందుకు అవసరమైన భద్రత, ఇతర ఏర్పాట్లకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. శు క్రవారపు తోటలో ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన బాగా ఉందని, బ్రహ్మోత్సవాలకు తరలి వచ్చే భక్తులతో పాటు స్థానికులు కూడా సందర్శించాలని ఈవో కోరారు. ఈ సందర్భంగా చెన్నై కు చెందిన హిందూ మహాసభ ట్రస్ట్ చైర్మన్ డి ఎల్ వసంత కుమార్ తదిత రులు అమ్మవారికి ఆరు గొడుగులను కానుకగా అందించారు. ఇదిలా ఉండగా రాత్రి 7నుండి 9 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారు చిన్న శేష వాహనంపై నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తారు.

హమాలీ కార్మికుల సంక్షేమ చట్టం సాధనకై కదలండి: ఎన్.డి.రవి

విశాలాంధ్ర- తిరుపతి : హమాలీ కార్మిక సం ఘం తిరుపతి జిల్లా సమితి సమావేశం బైరాగిపట్టెడలో గల ఏఐటియుసి జిల్లా కార్యా లయంలో జరిగిం ది. ఈ సమావేశానికి ముఖ్య అతిథు లుగా హమాలీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.డి.రవి హాజరై ప్రసంగించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో హమాలీ కార్మి కులు అనేక సమస్యలతో సతమత మవు తున్నారని హమాలి పని చేయటం వల్ల ఆరోగ్యాలు పాడై చిన్న వయసులోనే మరణిస్తు న్నారని .మరి కొంతమంది ప్రమాదాలలో మరణిస్తున్నారని. అయి నా వీరికి కాపాడటానికి ప్రభుత్వం ఎలా ంటి చర్యలు తీసుకో వడం లేదని భవన నిర్మాణ కార్మికుల. వలే హమాలీ కార్మికులకు కూడా సంక్షే మ చట్టం కావాలి అని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున అనేక సంద ర్భాలలో ఆందోళన కార్యక్ర మాలు నిర్వహించినా ప్రభుత్వంలో చలనం లేకుండా పోయిందని అందుకే రానున్న కాలంలో హమా లీ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయ న పిలుపుని చ్చారుడిసెంబర్ 4వ తేదీన తిరుపతిలో హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తు న తిరుపతి జిల్లా ప్రధమ మహాసభలు 2 రోజుల పాటు. .4.5 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు. ఈ మహాసభల జయప్రదానికి జిల్లా నలుమూలల నుండి హమాలీ కార్మికులు పెద్ద ఎత్తున తిరుపతికి తరలిరావాలి అని ఆయన పిలు పునిచ్చారు ఈ కార్యక్ర మంలో నాగరాజుబాబు శివ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్క రించాలని ఆ సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం తొట్టంబేడు సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీవో ఈశ్వరయ్యను కలసి తమ సమస్య లను వివరించడంతో పాటు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్రాంతి ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ట్రెజరీ అధికారులతో సమ న్వయ సమావేశాలు నిర్వహించాలన్న పిలుపుమేరకు తొట్టంబేడు ట్రెజరీ అధికారులతో విశ్రాంతి ఉద్యోగులు సమన్వయ సమావేశం నిర్వహించామన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు బి.వెంకయ్య ఆధ్వర్యంలో వీరు ట్రెజరీ అధికారి ఈశ్వరయ్యతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ... ప్రతి నెలా ఫ్లేసిప్పులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయా లన్నారు. మరణ భృతి చెల్లించడంలో జాప్యం నివారించాలన్నారు. ట్రెజరీ అధికారి ఈశ్వరయ్య మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సమ స్యలు తమ పరిధిలో ఉన్న వాటిని వెంటనే పరిష్కారం చేస్తామ న్నారు. మిగిలిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగులు పలువురు పాల్గొన్నారు.

కాశీ లేఅవుట్‌లో టపాసుల విక్రయాలు : సీఐ

విశాలాంధ్ర - గూడూరు : దీపావళి సందర్భంగా గూడూరు పట్టణ పరిధిలో బైపాస్ రోడ్డు సమీపంలో కాశీ లేఔట్ లో టపా సుల దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు అధికారులు అనుమ తులు జారీ చేశారని గూడూరు రూరల్ సిఐ దశరథ రామారావు తెలిపారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని రూరల్ సీఐ కా ర్యాలయంలో మీడియా సమావేశం నిర్వహిం చారు. లైసెన్స్ లేకుండా ఎవరు దుకాణాలు ఏర్పాటు చేయకూడదని సూచిం చారు. అలా ఏర్పాటు చేస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసు కుంటామని తెలిపారు. గూడూరు రూరల్, చిల్లకూరు మండ లాల్లో అధికారులు నిర్దేశించిన స్థలంలో మాత్రమే టపాసులు దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు. గూడూరు ప్రజలకం ముం దస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

సాంప్రదాయ పాఠశాలకు ఇచ్చిన

పర్మిషన్ రద్దు చేయాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర- తిరుపతి : ఎస్వీ యూనివర్సిటీ స్థలాన్ని సాంప్రదాయ పాఠశాలకు ఇచ్చిన పర్మిషన్ రద్దు చేయాలని శ్రీ వెంకటేశ్వర యూని వర్సిటీ వైస్ చాన్సలర్ గారికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ కార్యదర్శి సుందర రాజు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రారంభం సమయంలో 1500 ఎకరాలు ఉన్నటువంటి యూనివర్సిటీ ఈ రోజుటికి 700 ఎకరాలు గానే మిగిలిపోవడానికి చాలా బాధాకరం అన్నారు. ఎక్కువగా చదువుకోవడానికి రాయలసీమ జిల్లాల పేద విద్యార్థులు వస్తారు అందుకే యూనివర్సిటీని యూనివ్సిటీ స్థలాన్ని కాపాడాలని, తక్షణమే యూనివర్సిటీ వైస్ - చాన్సలర్ గారు సాంప్ర దాయ పాఠశాలకు ఇచ్చినటువంటి పర్మిషన్ తక్షణమే రద్దు చేయాలి, లేనియెడల దశల వారిగా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు గిరిరజు, అనిల్ కుమార్, రంజిత్,సాయి మోహన్ రెడ్డి, పాల్గొనడం జరిగింది.

ఈ క్రాప్ పంట నమోదు

విశాలాంధ్ర : ఎర్రవారిపాలెం: మండలంలో ఖరీఫ్-2023 సీజన్ లో 9433 ఎకరాలలో 3184 మంది రైతు లకు -క్రాప్ యాప్ నందు పంట నమోదు పూర్తిచేయుట జరిగి నది. దీనికి సంబంధించి మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో సామాజిక తనిఖీని నిర్వహించి, వచ్చిన అభ్యంతరాలను సవరించి తుది జాబితాను ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఉంచడం జరిగింది. ఖరీఫ్-2023 సీజన్ లో పంట నమోదు చేసుకున్న రైతులకు ఈ నెల 7 వ తేదీ నుండి పంట నమోదు ధృవీకరణ పత్రాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నాము. కావున మండలంలోని రైతు సోద రలు తమ రైతు భరోసా కేంద్రాల అధికారులను సంప్రదించి -క్రాప్ పంట నమోదు ధృవీకరణ పత్రాలను తీసుకొనవలసిందిగా వ్యవసాయాధికారి తెలిపారు.

ఈ క్రాప్ పంట నమోదు పత్రాలు అందజేత

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మండలం నందు 5342.65 ఎకరాల లలో రైతులకు ఈ క్రాప్ పంట నమోదు పత్రాలు అందజేసినట్లు అగ్రికల్చరల్ ఆఫీసర్ గణేష్ తెలియజేశారు.కాపులురు రైతు భరోసా కేంద్రం నందు శుక్రవారం ఈ పంట నమోదు ధ్రువీకరణ పత్రాలు రైతులు కు ఆయన అందజే శారు.2023 మంది రైతులకు ఈ పత్రాలను మండల వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాలలో అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్ర మంలో ఆయన వెంట వి.ఏ.ఏ.వినయ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలి : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - గూడూరు : జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అన్నారు. శుక్రవారం ఆయన గూడూరు మండలం కొమ్మనేటూరు, చిల్లకూరు మండలం చేడిమాల గ్రామాలలో వైసీపీ నాయకులతో కలిసి ఆంధ్రప్రదేశ్ కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో వైసీపీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగనన్న జనరంజక పాలన సాగుతోం దన్నారు. రాష్ట్రానికి జగనన్న పాలన స్వర్ణయుగాన్ని తలపిస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం వైసీపీ అన్నారు. ఆయా కార్యక్రమాలలో చిల్లకూరు, గూడూరు మండలాల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

సమస్యలు పరిష్కరించడమే జగనన్నకు చెబుదాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : సత్యవేడు నియోజకవర్గం లో సంతృప్త స్థాయిలో వినతుల పరిష్కారమే లక్ష్యంగా అర్హత కలిగిన ప్రజలకు సమస్య పరిష్కరించేదే జగనన్నకు చెబుదాంలో నిర్ణీత గడువులోగా నాణ్యమైన ప్రభుత్వ సేవలందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. మండలంలోని నీర్పా కోట పంచాయతీలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు శుక్రవారం జగనన్నకు చెబు దాం కార్యక్రమం ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి అధ్యక్షతన మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూళ్లూరుపేట రెవెన్యూ డివి జన్ అధికారి చంద్రముని తో పాటు జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ,'జగనన్నకు చెబుదాం'కార్యక్రమం కోసం ప్రత్యేకంగా నియోజకవర్గ స్థాయిలో వినతుల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు నిర్ణీత గడువులోగా నాణ్యమైన ప్రభుత్వ సేవలంది ంచేం దుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఆదిశేషారెడ్డి, విజయ్ కుమార్, ధనంజయ రెడ్డి డిఆర్డిఏ, జైపాల్ రెడ్డి జిల్లా రిజిస్ట్రర్ , మురళీధర్, వెంకటేశ్వర్లు, తహసిల్దార్ భార్గవి, ఎంపీడీవో బి నరసింహారావు, సిడిపిఓ రెడ్డి దేవకుమారి, వైఎస్ఆర్సిపి నాయకులు జొన్నలు గోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి,ఏఎంసి చైర్మన్ ఉగ్గుమూడి సంధ్య, అజయ్ కుమార్ రెడ్డి, అందేన భాస్కర్ రెడ్డి, బి.ఎన్ కండ్రిగ సర్పంచ్ బూదురు వెంకటమ్మ, ఉప సర్పంచ్ కె ఎం రాజా, ఎస్సై వెంకట నరసింహ, అటవీ, వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు, సచివాలయం సిబ్బంది. వందనా కార్యక్రమంలో సుమారు 63 ఫిర్యాదులు వివిధ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు.

ఇంటింటి సందర్శనలో సంక్షేమ పథకాల లబ్ధి వివరాలపై అవగాహన

విశాలాంధ్ర- సత్యవేడు: ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.ఇందులో భాగంగానే సత్యవేడు మండలంలో అలిమేలు మంగాపురం గ్రామంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలన్న కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏఎం పురం పురం సచివాలయ పరిధిలోని వెంకటరాజుల కండ్రిగ గ్రామంలో గ్రామ సర్పంచ్ సుజాత సుధాకర్ రాజు ఆధ్వర్యంలో గ్రామవాలంటీర్ ఇందుమతితోపాటు సంబంధిత సచివాలయ కన్వీనర్,గృహసారధి తదితరుల బృందం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి వివరాలను సంబంధిత లబ్ధిదారులకు చదివి వినిపిస్తున్నారు.ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి,సంఘమిత్ర శారద,ఫీల్డ్ అసిస్టెంట్ రేఖ తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ వినోద్, సచివాలయ విద్యుత్ శాఖ జేఎల్ఎం కుప్పయ్య,గ్రామవాలంటీర్లు దీప,యమున తదితరులు పాల్గొన్నారు.

ఆర్ బికె కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు సరఫరా

విశాలాంధ్ర- సత్యవేడు: రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులను సరఫరా చేస్తామని సత్యవేడు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి చెప్పారు.శుక్రవారం స్థానిక ఆత్మ భవనంలో వ్యవసాయ శాఖ ఏవో మురళి ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రైతులు అవసరమైన ఎరువులను క్షేత్రస్థాయిలోనే ఆర్బికె కేంద్రాల్లో అందుబాటులో ఉంచామన్నారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దీంతోపాటు రైతులుగా అవసరమైన విత్తనాలను సబ్సిడీ ధరలపై పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.చాలాకాలంగా రైతుల కోరుతున్న వ్యవసాయ పనిముట్లు,టార్పాలిన్ పట్టలను రాయితీపై అందించడానికి చొరవ చూపాలన్నారు.దీనిపై వ్యవసాయ శాఖ మురళి స్పందిస్తూ ఇప్పటికే వ్యక్తిగతంగా రైతులకు వ్యవసాయ పనిముట్లు,పట్టలను రాయితీ ధరలపై అందించాలన్న ఉద్దేశంతో దీనిపై అధికారులకు నివేదిక పంపామన్నారు.ఇది ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు గోవింద్ స్వామి, సచివాలయ వ్యవసాయ అసిస్టెంట్ స్వర్ణ,పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

దొంగ ఓటర్ల వివరణ ఇవ్వండి: పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి పులివర్తినాని సతీమణి పులివర్తి సుధారెడ్డి మండలం లోని దొంగ ఓటర్ల వివరాలను ఇవ్వాలని తహసిల్దార్ శిరీషను డిమాండ్ చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల తాసిల్దార్లను తెలుగుదేశం పార్టీ శ్రేణులు లిఖితపూర్వకంగా వివరణ కోరారు. అప్సెంట్,డెత్,ఫోటో బ్లర్, షిఫ్టింగ్, డబల్ ఎంట్రీ లపై సుధా రెడ్డి వివరణ కోరారు. ఈనెల 4, 5 తేదీలలో జరిగిన ఓటర్ డ్రైవ్ వివరాలు వెల్లడించాలని అధికారులను ఆమె డిమాండ్ చేశారు. ఆరు మండలాల తాసిల్దారులు కలెక్టర్లకు ఇచ్చిన నివేదికను ఏ విధంగా వెరిఫికేషన్ చేసారు, సాక్షాదారాలతో పాటు దొంగ ఓట్లను నిరూపిస్తే డిలీట్ చేయలేని స్థితిలో తాసిల్దారులు వున్నారని ఆరోపించారు. న్యాయం కోసం తెలుగుదేశం పార్టీ ఎంత వరకైనా పోరాటం సాగిస్తామని తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలిసి ఆమె చంద్రగిరి ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. దొంగ ఓట్లు తొలగించాలి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ నినా దాలు చేశారు.ఫామ్ 6,7, నకిలీ ధరఖాస్తు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్వో శిరీషను కొత్త ఓట్లు నమోదు చేయడంపై వివరణ కోరగా ఆమె పొంతనలేని సమాధానాలు చెప్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగుల పనికి ఎటువంటి ఆటంకం కలగకుండా ఎమ్మార్వో కార్యాలయం వద్ద టిడిపి నాయకులు ,కార్యకర్తలతో కలిసి ఆమె శాంతి యుత నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లెనేని సుబ్రహ్మణ్యం నాయు డు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాషా, నాయకులు సక్కూరు ధనంజయ రెడ్డి, ఐటిడిపి మండల అధ్యక్షులు రాకేష్ చౌదరి,నాగరాజ నాయుడు, సునీల్ చౌదరి, గురుమూర్తి రెడ్డి, సింగ్ సుధ, లంకెళ్ళలలిత,రామారావు,మండలంలోకరాయల్,సుబ్రహ్మణ్యంనాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

రావాలి జగన్ కావాలి జగన్ : ఎమ్మెల్యే



విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : రావాలి జగన్ కావాలి జగన్ నినాదంతో మళ్లీ ఆంధ్రకు జగన్ ఎందుకు కావాలి ఉద్దేశంతో ప్రజల వద్దకు అధికా రులు తీసుకువెళ్లి ప్రజా సమస్యల పరిష్కరించడానికి ఆంధ్ర కు ఎందుకు జగన్ కావాలి పారద ర్శకత కోసం ముఖ్యమంత్రి పాలన కొనసాగుతున్నదని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మండల కేంద్రంలోని బి ఎన్ కండ్రిగ సచివాలయంలో శుక్రవారం ఆంధ్రాకు జగన్ మళ్ళీ ఎందుకు కావాలి కార్యక్రమం ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, సర్పంచ్ బూదురు వెంకటమ్మ, ఉప సర్పంచ్ కెఎం రాజా,మండల పార్టీ అధ్యక్షుడు ఆరని విద్యానాథరెడ్డి అధ్యక్షతన, ఎంపీడీవో బి.నరసింహారావు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్యవేడు ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు నిలువెత్తు నిదర్శనం. ప్రజల వద్దకు నడిచి, ప్రజలతో నడిచి వారి కష్ట సుఖాలను దగ్గరై తెలుసుకున్న మహానేత. వైయస్సార్ తండ్రి బాటలో పయనించి తండ్రిని మించిన గొప్ప తనయుడిగా, గొప్ప నాయకుడిగా పేరు తెచ్చుకు న్నారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ భార్గవి, పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ,వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి జొన్న ల గోపాల్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హరినాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ ముని కృష్ణారెడ్డి, జెసిఎస్ కన్వీ నర్ అందేన భాస్కర్ రెడ్డి, సురుటు పల్లి దేవస్థానం బోర్డు మెంబర్ అజయ్ కుమార్ రెడ్డి,నిరంజన్ రెడ్డి, సచివాలయం కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సచివాలయం సిబ్బంది, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

గోకుల కృష్ణ ఫార్మసీ కళాశాల సలహాదారునికి అరుదైన గౌరవం

విశాలాంధ్ర -సూళ్లూరుపేట: గోకుల కృష్ణ ఫార్మసీ కళాశాల సలహాదారు పొన్నాన వెంకట రమేష్ కు అరుదైన గౌరవం దక్కింది. విద్యారంగంలో ఆయన అందించిన సేవలకు గాను ఎడ్యుకేషన్ బెస్ట్ ఇన్ ది ఫీల్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అనే బిరుదు దక్కింది. గురువారం ఢిల్లీలో ద టైమ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధుల చేతు ల మీదుగా వెంకట రమేష్ బిరుదు పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆయన్ని అభినందిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి.వెంకట రమేష్ గత 25 ఏళ్లుగా విద్యారంగంలో పేరుగాంచిన వ్యక్తి అని ఇంజినీరింగ్, ఫార్మసీ, మెడికల్, డెంటల్, నర్సిం గ్ మరియు డిగ్రీ కళాశాలలను కలుపుకొని భార తదేశంలోని అనేక రాష్ట్రాలలో తన అంకి తమైన సేవను అందించాడని కొనియా డారు. రమేష్ ఆదర్శవంతమైన నాయకత్వంలో, అతను వేలాది మంది బోధనా అధ్యాపకులను మరియు మిలి యన్ల మంది విద్యార్థులను అంతర్జాతీ య ప్రమాణాలకు పెంచారని అన్నారు. మూల్యాంకనం మరియు అక్రిడిటేషన్ ప్రక్రియ లలో రమేష్ యొక్క అమూల్యమైన నైపుణ్యం చెరగని ముద్ర వేసిం దని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం గిలక బ్రహ్మ య్య, సి.శ్రీనివాస బాబా, ఎం.ఎం. కొండయ్య, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలగాని పవన్ కుమార్ మరియు అధ్యాపకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్యే చే సంక్షేమ పథకాలు పట్టిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పట్టికను స్థానిక సర్పంచ్ దుడ్డు వేణుగోపాల్,స్థానిక ఎంఎల్ఏ కోనేటి ఆదిమూలంచే ఆవిష్కరణ చేశారు. చావాలి లింగమ నాయు డుపల్లి సచివాలయంలో బోర్డు ను అందరికీ తెలిసే విధంగా ఏర్పాటు చేశారు.స్థానిక ఎంపీటీసీ ఎన్నం ఉషారాణి సమక్షంలో ప్రత్యక్షము గాను,పరోక్షంగా లబ్ధి జాబితాను స్థానిక ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంరాజు కార్యక్రమంలో అందరికి వినిపిం చారు. ప్రత్యక్ష మరియు పరోక్ష ప్రయోజనాల మొత్తం 14,65, 78,280/-,విదేశీ విద్యా దీవెన, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, వైయస్సార్ మత్స్యకార భరోసా, వైయస్సార్ కంటి వెలుగులకు లబ్ధిదారులు లేరు.పై పథకాలాన్ని అర్హులైన అందరూ అక్కచెల్లెమ్మలకు అన్నదమ్ము లకు అవ్వదా తలకు పారదర్శకంగా లంచాలకు వివక్షకు తావు లేకుం డా అందించడం జరిగిందని తెలి పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు,జడ్పీటీసీ వెంకటేశ్వ ర్లు,వైసీపీ జిల్లా కమిటీ సభ్యులు బందిల సురేష్,వైసీపీ మం డల కన్వినర్ దయాకర్ రెడ్డి,దా మోదర్ రెడ్డి,వినోద్, అబ్దుల్, చంద్రారెడ్డి, సుబ్ర హ్మణ్యం రెడ్డి, శ్రీధర్ రెడ్డి,ఎన్నం ప్రసాద్, విజయ్ భాస్కర్,ఎన్నం కుమారస్వామి, చేనేత నాయకులు జి వెంకటరమణ య్య మండల వైసీపీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధం వెంటనే ఆపాలి

-వామపక్ష పార్టీల నేతల డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధం వెంటనే ఆపాలని వామపక్ష పార్టీల నేతలు డిమాండు చేశా రు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద నిరసన తెలియచేశారు. ఈ సంద ర్భంగా వామపక్ష పార్టీల నేతలు మాట్లాడుతూ... అమెరికా సామ్రాజ్యవాదుల విష వలయంలో చిక్కుకుని పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధం చేస్తోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పాలిస్తీనాకు సంఘీభావంగా మరొక స్వాతంత్ర సమరం జరగకపోతే భవిష్యత్తులో ఈ కోవలో మరిన్ని వర్ధమాన దేశాలు చిక్కుకునే ప్రమాదం పొంచి ఉందన్నారు. పాలస్తీనా ప్రజలను ఊచకోత కోస్తున్న ఇజ్రాయిల్ కు భారత ప్రభుత్వం మద్దతు పలకడం దారుణమ న్నారు. పాలస్తీనా భూభాగం దానిదేనని మహాత్మా గాంధీ చెప్పారని ఈ సంద ర్భంగా వారు గుర్తుచేశారు. యుద్ధంలో ఇప్పటికే పదివేల మందికి పైగా పాలస్తీనీయులు చనిపోయారన్నారు. మృతుల్లో 450 0మందికి పైగా చంటి పిల్లలు మహిళలు ఉన్నారన్నారు. ఇజ్రాయిల్ ప్రభుత్వం ఓపెన్ ఎయిర్ జైలు వంటి గాజా ప్రాంత ప్రజానీకానికి మంచినీరు, విద్యుత్తు, ఆహార సరఫరా నిలిపివేసి అంతర్జాతీయ చట్టాలను ఉల్లం ఘిస్తూ యుద్ధ నేరాలకు పాల్పడుతోందని వారు విమర్శిం చారు. ఐక్యరాజ్య సమితిలో 120 దేశాలు తక్షణం యుద్ధ విరమణ పాటిం చాలని తీర్మానం ప్రవేశపెడితే... భారత ప్రభుత్వం గైర్హాజరు కావడం ద్వారా మోదీ ప్రభుత్వం ద్వంద ప్రమాణాలు పాటిస్తున్నట్లు తేటతెల్లమైందన్నారు. బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నప్పటి నుంచి పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఉన్న భారత విదేశాంగ విధానానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని డిమాండు చేశారు. 1947లో ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మా నం మేరకు పాలస్తీనా ప్రత్యేక దేశం ఏర్పాటు చేయడమే ఈ సమస్యకు పరిష్కారమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జనమాల గురవయ్య, గంధం మణి, వెలివేం ద్రం, రాజా, అన్వర్ భాష, ఉస్మాన్, కుమార్, జాకీర్ తదిత రులు పాల్గొన్నారు.